


# మనం కరీంనగర్

జగిత్యాల- రాజన్న సిరిసిల్ల- పెద్దపల్లి -మంచిర్యాల- కొమురంభీమ్

సోమవారం | 24 | జూలై | 2023 | పేజీలు : 6


## వ్యాపారుల్లో గుబులు పుట్టించిన
# ఫోన్ కాల్

గోదావరిఖని, జులై 23 (మనం న్యూస్): ఓ ఫోన్ కాల్ గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలోని వ్యాపారస్తుల్లో గుబులు పుట్టించింది. కొంతమంది వ్యాపారులకు గత రెండు మూడు రోజుల నుండి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా ఓ అజ్ఞాత వ్యక్తి ఫోన్ చేసి, వారి ట్రేడ్ లైసెన్స్ గడువు తీరిపోయిందని, ఈరోజే 91107 63848, 83092 85419 గల నంబర్లకు డిజిటల్ పేమెంట్ ద్వారా డబ్బులు చెల్లించాలని ఆదేశించారు. తక్షణమే కట్టని పక్షంలో అధికంగా జరిమానాలు, షాపులు షీజ్ చేస్తామని పేర్కొంటూ సదరు ఫోన్ కాల్ చేసిన వ్యక్తి భయభ్రాంతులకు గురిచేశాడు. దీంతో కొంతమంది వ్యాపారులు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయానికి వెళ్లి ఆరా తీయగా, అది ఫేక్ కాల్ అని తేలింది.

# ఇవి ఫుట్ పాత్‌లా..?
# మరి నడక సాగేదెలా..?

- ఆక్రమణలకు గురైన ఫుట్ పాత్‌లు
- చోద్యం చూస్తోన్న మున్సిపల్ అధికారులు
- -రూ.కోట్ల సొమ్ము వృధా..!

జమ్మికుంట, జులై 23 (మనం న్యూస్): ప్రభుత్వం చేపడుతోన్న అభివృద్ధి కార్యక్రమాల ఫలాలు ప్రజలకు చేరువ కావడం లేదు. క్షేత్ర స్థాయి అధికారులు, సిబ్బంది నిర్లక్ష్య వైఖరికి తోడు ప్రజాప్రతినిధుల అలసత్వంతో కోట్లాది రూపాయల ప్రజాధనం నిరర్థకంగా మారుతోంది. ప్రజలకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం వివిధ రూపాల్లో అభివృద్ధి కార్యక్రమాలను అమలు పరుస్తున్నా.. అవి ఆశించిన ఫలితాలు సాధించకపోగా, అక్రమార్కులకు ఆలవాలంగా మారుతున్నాయి.. కరీంనగర్ జిల్లా జమ్మికుంటలో చేపట్టిన ఫుట్ పాత్‌ల పరిస్థితి సరిగ్గా ఇదే రీతిన తయారైంది. పాదచారుల సౌలభ్యం కోసం కోట్ల రూపాయలు వెచ్చించి పట్టణంలో ఏర్పాటు చేసిన ఫుట్ పాత్‌లు ఆక్రమణలకు గురై, కనీసం అక్కడ నుంచి నడిచే మాటలా ఉంచి, ఆ పరిసర ప్రాంతాల్లో సంచరించే స్థితి లేకుండా పోయింది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఫుట్ పాత్‌లపైనే వ్యాపారాలు సాగిస్తుండడం ఓ వైపేతే,



పట్టణంలోని అనేక ప్రాంతాల్లో ఇదే ఫుట్ పాత్‌లను ఆక్రమించుకుని, మెట్లు కట్టుకుని దర్జాగా జీవిస్తున్నారు. రెండు, మూడంతస్తుల భవనాలకు మెట్ల మార్గాలు ఇవే ఫుట్ పాత్‌లపైన వెలిశాయి. అయినప్పటికీ సంబంధిత మున్సిపల్ అధికారులు గానీ, పాలకవర్గం గానీ చీమకుట్టినట్లు అయినా వ్యవహరించకపోవడం పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దర్జాగా ఫుట్ పాత్‌లను ఆక్రమించుకుని సొంత పనుల కోసం మిగతా 2లో..

6 లో



## రైతులకు అండగా సీఎం కేసీఆర్

ప్రభుత్వ విప్ పాడి కౌశిక్‌రెడ్డి

2 లో

## స్వచ్ఛ సర్వేక్షన్‌కు సహకరించాలి

కలెక్టర్ కర్ణన్



## స్వచ్ఛ సర్వేక్షన్‌కు సహకరించాలి

### కలెక్టర్ కర్ణన్

రామడుగు, జులై 23 (మనం న్యూస్) : జిల్లాలో మూడు రోజులు గా జరుగుతోన్న స్వచ్ఛ సర్వేక్షన్‌కు జిల్లా, మండల అధికారులు సమన్వ యంతో పని చేసి సహకరించాలని జిల్లా కలెక్టర్ ఆర్వి.కర్ణన్ సూచించా రు. రామడుగు మండలంలోని రాంచంద్రపూర్, గోపాల్రావుపేట గ్రామా లను యునిసెఫ్ రాష్ట్ర ప్రతినిధులు వెంకటేష్, కాశినాథ్‌తో కలిసి ఆది వారం పరిశీలించారు. రాంచంద్రాపూర్ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలోయూనిసెఫ్ ఆధ్వర్యంలో జరిగిన టాయిలెట్ మరమ్మత్తు పనులను పరిశీలించి, వెంటనే అక్కడ అంగన్వాడీ కేంద్రం నడిచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గోపాల్రావుపేటలో గ్రామ పంచా యతీ కార్యాలయం, పలు నివాస ప్రాంతాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మరుగుదొడ్ల వినియోగం, ఇంకుడు గుంతలు, పరిశుభ్రత గురించి అడిగి తెలుసుకున్నారు. రామడుగులో నర్సరీ వద్ద డ్రాగన్ ఫ్రూట్ మొక్కల పెంపకాన్ని పరిశీలించిన కర్ణన్, పంచాయతీ సెక్రెటరీ రేవంత్ రెడ్డిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ డీవో శ్రీలత, డిపిఓ వీరబుచ్చయ్య, ఎంపిడిఓ భాస్కర రావు, తహసీల్దార్ రాజ్ కుమార్, యూనిసెఫ్ సమన్వయ కర్త కిషన్‌స్వామి తదితరులు పాల్గొన్నారు.

## మేదర సంఘం అధ్యక్షులుగా గంగారాం



జగిత్యాల, జులై 23 (మనం న్యూస్): జగిత్యాల పట్టణ మేదర సంఘం అధ్యక్షులుగా చింత గంగారాం ఎన్నికయ్యారు. పట్టణంలోని హనుమాన్ వాడ సంఘ భవనంలో ఆదివారం ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్ష పదవికి చింత గంగారాం, పిల్లి కిషన్ బరిలో నిలవగా గంగారాం 39 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. మొత్తం 299 ఓట్లకు 258 పోల్ కాగా, చింత గంగారాంకు 147 ఓట్లు, పిల్లి కిషన్‌కు 108 ఓట్లు లభించాయి. ఈ సందర్భంగా విజేతలను మాజీ అధ్యక్షులు చింతల గంగాధర్ శాలువా, పూలమాల తో సన్మానించారు. ఈ ఎన్నికల్లో ప్రధాన అధికారిగా వేముల నర్సింగం, మామిడిపెల్లి శ్రీనివాస్, చిలువేరు సురేష్, కనికరం లక్ష్మన్, ఎన్నికల పర్యవేక్షకులుగా గైని లచ్చన్న వ్యవహరించారు.

# రైతులకు అండగా సీఎం కెసీఆర్

### ప్రభుత్వ విప్ పాడి కౌశిక్‌రెడ్డి

వీణవంక-జూలై 23 (మనం న్యూస్): కాంగ్రెస్ పార్టీ లాంటివి ఎన్ని దుష్టశక్తులు వచ్చినా రైతులకు అండగా ముఖ్యమంత్రి కెసీఆర్ ఉన్నారని ఇది రైతు రాజ్యము అని ప్రభుత్వ విప్ పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. ఆదివారం మం డలంలోని రెడ్డిపల్లి క్లస్టర్ పరిధిలోని ఘన్ముక్ల, మల్లన్నపల్లి, రెడ్డిపల్లి, బొం తుపల్లి, కిష్టంపేటగ్రామాల రైతుల సమక్షంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యుత్ సరఫరాపై కాంగ్రెస్ రాష్ట్రఅధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసిన వాఖ్యలను ఖండించారు.కాంగ్రెస్ హయాం లో రైతులందరూ రాత్రులంతా కరెంట్ కోసం పడిగాపులు కాసిన రోజులు గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమమే కరెంట్ కోసంపుట్టిందని,2001లో కరెంట్ కోసం ఉద్యమం తలపెట్టింది కెసీఆర్ కాదా అని ప్రశ్నించారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడినప్పటినుండి రైతుల సంక్షేమం కోసం24 గంటల ఉచిత విద్యుత్, కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా హుజురాబాద్ నియోజకవర్గానికి లక్ష 17వేల ఎకరాలకు సాగు నీరు అందిస్తున్న ఘనత సీఎం కెసీఆర్ కే దక్కుతుం





దని అన్నారు. హుజురాబాద్‌లో కాంగ్రెస్, బిజెపి పార్టీలు సర్వేల ప్రకారం రాబోయేఎన్నికల్లో కౌశిక్‌రెడ్డి గెలుస్తాడని రావడంతో జీర్ణించుకోలేకపోతు న్నారని అన్నారు. హుజురాబాద్‌లో బిఆర్ఎస్ జెండా ఎగురవేయడం ఖా యం అని స్పష్టం చేశారు.

**సీఎం ఆర్ చెక్కులు పంపిణీ :**

మండలంలోని ఘన్ముక్ల, రెడ్డిపల్లి, గంగారం,మామిడాలపల్లి,చల్లూరు గ్రామాల లోని ముఖ్యమంత్రి సహాయనిధి లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను ప్రభు త్వ విప్ పాడి కౌశిక్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముసి పట్ల రేణుక తిరుపతిరెడ్డి, జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు నాగిడి సంజీ వరెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు జున్నుతుల సునీత మల్లారెడ్డి, కోమల్ రెడ్డి, పుదలి జ్యోతి రమేష్, బండ సుజాత కిషన్‌రెడ్డి, చదువు లక్ష్మి మహేం దర్‌రెడ్డి, పోతుల నర్సయ్య, కాంతారెడ్డి, బండారి ముత్తయ్య, బొంతుపల్లి గ్రామ మాజీఉప సర్పంచ్ చదువు జితేందర్‌రెడ్డి, ఎంపీటీసీలు భూమయ్య, నర్సింహారెడ్డి, ఉపసర్పంచులు తాడిచెర్ల కొమురయ్య, సాయిరెడ్డి, వీరయ్య, సింగిల్‌విండో డైరెక్టర్లు మధుసూదన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీనా యకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి నిత్యావసర సరుకుల వితరణ

కొత్తపల్లి, జులై 23 (మనం న్యూస్): పట్టణంలోని నిరుపేద కుటుంబానికి చెందిన దూస లక్ష్మీనారాయణ ఇటీవల అనారోగ్యంతో చనిపోగా కొత్తపల్లి మాజీ సర్పంచ్ అనుమాండ్ల చంద్రమౌళి, మిత్ర బృందంతో కలిసి బాధిత కుటుంబాన్ని ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబ సభ్యులకు బియ్యంతో పాటు నిత్యావసర సరుకులను అందించారు.



# ఇవి ఫుట్ పాత్‌లా...? మరి నడక సాగేదెలా...?

మొదటి పేజీ తరువాయి..

వినియోగించడమే కాకుండా, నిర్దేశించిన విధంగా పాదచారులు నడవ లేని విధంగా వాటిని తయారు చేసినప్పటికీ సంబంధిత అధికారుల్లో ఎందుకు చలనం రావడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. తెలంగాణలోనే రెండవ అతిపెద్ద వ్యాపార కేంద్రంగా పేరొందిన జమ్మికుంట మున్సిపల్ పరిధిలో నిత్యం వందలాదివాహనాలు రాకపోకలు కొనసాగిస్తుంటాయి. ఈ నేపథ్యంలో పాదచారులకు ఎలాంటి ప్రమాదాలు వాటిల్లకుండా ఉండేందుకు హుజురాబాద్ రోడ్డు మార్గంలో రహదారికి ఇరువైపులా కోట్ల రూపాయలు వెచ్చించి ఉప ఎన్నికల సందర్భంగా మంత్రి హరీష్ రావు చేతుల మీదుగా ఫుట్‌పాత్‌ను ఏర్పాటు చేశారు. ఈ ఫుట్ పాత్‌లను ఇటు వ్యాపారులు, అటు ఇంటి యజమానులు ఇష్టారీతిన ఆక్రమణలకు గురి చేయడంతో రానురాను వీటి ఆనవాళ్లు కనిపించకుండా పోయే ప్రమాదం ఏర్పడింది. దుకాణాల యజమానులు వ్యాపార ప్రకటనల కోసం ఏర్పాటు చేసే సైన్ బోర్డులు,





వ్యాపార సామాగ్రిని ఇదే ఫుట్ పాత్‌పై పర్మినెంటుగా ఏర్పాటు చేసుకుంటున్నారు. ఇక ఈ ప్రాంతంలోని పలువురు భవన యజమానులైతే మరో అడుగు ముందుకేసి వాటికి సంబంధించిన మెట్లనే ఫుట్‌పాత్‌లపై ఏర్పాటు చేశారు. పాదచారుల కోసం ఏర్పాటు చేసిన ఫుట్‌పాత్‌ల మధ్యన మెట్లను నిర్మించడంతో ఈ దారి గుండా వెళ్లే పరిస్థితి లేకుండా పోతోంది. దీంతో నిత్యం తిరిగే వందలాది వాహనాల మధ్య నుంచే పాదచారులు ప్రమాదకర పరిస్థితిల్లో నడక సాగించాల్సిన దుస్థితి దాపురించింది. ఈ ఫుట్ పాత్ ఆక్రమణలపై స్థానికులు మున్సిపల్ పాలకవర్గం, అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం పట్ల ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

ఆక్రమణలకు పాల్పడుతున్న వారి వద్ద నుంచి ఎలాంటి అమ్యామ్యాలకు అందుకుంటున్న కారణంగానే సంబంధిత అధికారులు, సిబ్బంది పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ చైర్మన్, కమిషనర్లు ఈ విషయమై దృష్టి సారించి, అన్యాక్రాంతమవుతోన్న ఫుట్ పాత్‌లను సంరక్షించడంతో పాటు ఆక్రమణలను తొలగింపజేయాలని స్థానికులు కోరుతున్నారు.

# నిద్రమత్తులో మోడీ ప్రభుత్వం




మంచిర్యాల, జులై 23 (మనం న్యూస్)ః మోడీ ప్రభుత్వం నిద్రమత్తులో ఉండి మణిపూర్ రాష్ట్ర ప్రజలకు రక్షణ కల్పించడంలో విఫలమైందని సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి విమర్శించారు. మహిళలను నగ్నంగా ఊరేగించి అత్యాచారం చేసి, హత్య చేసిన దుండగులను తక్షణమే కఠినంగా శిక్షించాలని

## మణిపూర్ ఘటన బాధ్యులను తక్షణమే శిక్షించాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి రవి

డిమాండ్ చేశారు. ఆదివారం సిపిఎం మంచిర్యాల ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జిల్లా కార్యవర్గ సభ్యులు గోమాస ప్రకాష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ మణిపూర్‌లో ఆర్ఎస్ఎస్ నాయకత్వంలో గత 82 రోజులుగా మారణ కాండ కొనసాగుతున్న కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ప్రజలను కాపాడే చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఇంత జరుగుతున్న, ఒక వర్గం ప్రజలు మరో వర్గం ప్రజలను కొట్టి చంపుతుంటే కనీసం ఆ ప్రజలను రక్షించాల్సిన ప్రభుత్వం ప్రేక్షక పాత్ర పోషిస్తుందని మండిపడ్డారు. మణిపూర్ ప్రజలకు రక్షణ కల్పించాలని, మహిళలపై దాడికి పాల్పడిన దుండగులను శిక్షించాలని కోరుతూ ఈ నెల 25వ తేదీన సిపిఎం ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని మేధావులు,ప్రజలు,కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని మణిపూర్ ప్రజలకు అండగా నిలివాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు దుంపల రంజిత్ కుమార్, కే.ప్రేమ్ కుమార్, డి.మోహన్, కుమార స్వామి తదితరులు పాల్గొన్నారు.

## కేశవపట్నం ఎస్సై బదిలీ



శంకరపట్నం, జులై 23 (మనం న్యూస్)ః శంకరపట్నం మండలం కేశవపట్నం ఎస్ఐ మామిడాల సురేందర్ బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో తంగళ్లపల్లిలో విధులు నిర్వహిస్తోన్న పి.లక్ష్మారెడ్డిని కేశవపట్నానికి బదిలీ చేశారు. మామిడాల సురేందర్‌ను కరీంనగర్‌కు బదిలీ చేస్తూ పోలీస్ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు.

## బండి సంజయ్‌ని సన్మానించిన బిజెపి నాయకులు



తిమ్మాపూర్, జులై 23 (మనం న్యూస్)ః బిజెపి జాతీయ వర్కింగ్ కమిటీ సభ్యులుగా నియమితులైన కరీంనగర్ ఎంపి బండి సంజయ్ కుమార్‌ను ఆదివారం తిమ్మాపూర్ మండల బిజెపి నాయకులు ఎంపి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సంజయ్‌కుమార్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం నుండి మంజూరయ్యే ఎంపి నిధుల ద్వారా మండలంలోని పలు గ్రామాల అభివృద్ధి పనుల ఉత్తర్వుల విషయాలపై ఆయనతో చర్చించినట్లు మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ఇంచార్జి రంగు భాస్కర్, మండల ప్రధాన కార్యదర్శులు కిన్నెర అనిల్, గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్, నాయకులు గట్టు రాజు, పిట్టల మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## నుస్తులాపూర్‌లో కేంద్ర బృందం పర్యటన



తిమ్మాపూర్, జులై 23 (మనం న్యూస్)ఃకరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని నుస్తులాపూర్ గ్రామాన్ని స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ 2023లో భాగంగా ఎప్సన్ కంపెనీ కేంద్ర బృందం ప్రతినిధులు కిషోర్, రాకేష్ కుమార్ ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో నిర్మించిన ఇంకుడు గుంతలు, మరుగుదొడ్ల పనితీరును పరిశీలించారు. గ్రామంలో చేపడుతున్న తడి-పొడి చెత్త సేకరణ విధానం, పారిశుధ్యం వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. పారిశుధ్య పనుల నిర్వహణ, ఇంకుడు గుంతల పనితీరును సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రావుల రమేష్, ఎంపిటిసి సభ్యులు కొత్త తిరుపతిరెడ్డి, ఉప సర్పంచ్ బేతి శ్రీనివాస్ రెడ్డి, మండల కో-ఆప్షన్ సభ్యులు తాజోద్దీన్, ఎంపీడీవో రవీందర్ రెడ్డి, అడిషనల్ డిఆర్డిఓ సంధ్యారాణి, ఎంపీఓ కిరణ్ కుమార్, ఏపీవో లలిత కుమారి, యూనిసెఫ్ మండల కో-ఆర్డినేటర్ రవీందర్, గ్రామ కో ఆప్షన్ సభ్యులు వంగల శ్రీనివాసరెడ్డి, వార్డు సభ్యులు, టెక్నికల్ అసిస్టెంట్లు హరీష్, శేఖర్, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఫీల్ అసిస్టెంట్లు, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, మల్టీ పర్పస్ వర్కర్స్, గ్రామపంచా యతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్‌లను పంపిణీ చేయాలి

### బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్



మందమర్రి, జులై 23 (మనం న్యూస్)ః అర్హులైన ప్రతి పేదవాడికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పంపిణీ చేయాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అందుగుల శ్రీనివాస్ ఆరోపించారు. ఆదివారం మందమర్రి పట్టణంలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణ పనులను స్థానిక నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం కోసం నిరుపేద కుటుంబాలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని నమ్మించి ఓట్లు దండుకుందని, ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఒక్క నిరుపేద కుటుంబానికి కూడా డబుల్ బెడ్ రూమ్ ఇవ్వలేదని మండిపడ్డారు. అమాయక ప్రజలకు మాయ మాటలు చెబుతూ వచ్చే ఎన్నికల్లో ఓట్లు దండుకునేందుకే కాలయాపన చేస్తున్నారని ఆయన ఆరోపించారు. బాల్క సుమన్ కు పేద ప్రజలపై చిత్తశుద్ధి ఉంటే తక్షణమే డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల బిజెపి ఆధ్వర్యంలో ఇల్లు లేని నిరుపేద ప్రజలతో కలిసి డబుల్ బెడ్ రూమ్‌లను స్వాధీనం చేసుకుంటామని శ్రీనివాస్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు సప్పిడి నరేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు దొండ సంపత్, పట్టణ ప్రధాన కార్యదర్శులు అల్లం నాగేష్, గడ్డం శ్రీనివాస్, ఉపాధ్యక్షులు సత్యంబాబు, యువమోర్చా పట్టణ అధ్యక్షుడు ఓరుగంటి సురేందర్, దళిత మోర్చా పట్టణ అధ్యక్షుడు మార్త కుమారస్వామి, మైనార్టీ మోర్చా అధ్యక్షుడు ఎండి.మతిన్‌ఖాన్, నాయకులు కర్రే ఆవుల వినయ్, తాండ్ర నర్సయ్య, మేకల తిరుపతి, అభిలాష్, శశికుమార్, వెంకటరమణాచారి, సాయి ప్రభాకర్, సాగర్, వేణు, చందు, గోపాల్, అర్జున్, పవన్, వినయ్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## చెవిలో పువ్వులతో గ్రామ పంచాయతీ కార్మికుల నిరసన



జమ్మికుంట, జులై 23 (మనం న్యూస్)ఃతమ సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని నిరసిస్తూ ఆదివారం గ్రామపంచాయితీ కార్మికులు చెవిలో పువ్వులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనం 19వేల500 రూపాయలు చెల్లించాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని 10 లక్షల ప్రమాద భీమా కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు రవీందర్‌రావు, సంతోష్, తిరుపతి, మధుకర్, సంజీవ్, సమ్మయ్య, సంపత్, సదయ్య, ఉమా, మానస, వనిత, హలీమా తదితరులు పాల్గొన్నారు.

## మిడ్ మానేరు గేట్ల సమీపంలో యువకుడి మృతి



ఇల్లంతకుంట, జులై 23 (మనం న్యూస్)ః కందికట్కూరు గ్రామానికి చెందిన దేవరకొండ నరేష్ (39) మధ్య మానేరు గేట్ల సమీపంలో ఆదివారం శవమై కనిపించాడు. ఆదివారం మధ్యాహ్నం స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. మృతుడు నరే ష్ చేపల వేటకు వెళ్లి ఈత రాక మరణించినట్లు అనుమానిస్తున్నారు. కట్కూరు గ్రామంలో కూలి పని చేసుకుని జీవనం కొనసాగిస్తున్న నరేష్ కు ఒక కుమారుడు చరణ్ (11), భార్య ఝాన్సీ ఉన్నారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజేష్ తెలిపారు.

# చిన్నారి ఔదార్యం..

- దాచుకున్న పాకెట్ మనీని నిరుపేద విద్యార్థుల కోసం వితరణ
- వాల్మీకి ఆవాసానికి రూ.50 వేలు అందించిన సాయిశ్రీహిత




జగిత్యాల ప్రతినిధి, జులై 23( మనం న్యూస్): అమ్మ, నాన్నలు తమకు ఇచ్చే పాకెట్ మనీని సొంత అవసరాల కోసం ఖర్చు చేసుకుని ఆనందం పొందే పిల్లలున్న ఈరోజుల్లో ఎనిమిదవ తరగతి చదువుతున్న చిన్నారి తోటి వారికి సహాయపడడంలోనే ఆనందం ఉందనే గొప్ప ఆలోచన చేసింది. తనకు ఇంట్లో తల్లిదండ్రులు ఇచ్చే పాకెట్ మనీని ఖర్చు చేయకుండా పొదుపు చేసి 50వేల రూపాయలను వాల్మీకి ఆవాసానికి విరాళంగా ఇచ్చి ఉదారతను చాటుకుంది. జగిత్యాల పట్టణానికి చెందిన గుండు రామకృష్ణ మండలంలోని పోరండ్ల ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయునిగా పని చేస్తుండగా, ప్రణవి జ్యుడిషరీ డిపార్ట్‌మెంట్‌లో ఉద్యోగిని. వారి కూతురు సాయి శ్రీహిత ఎనిమిదవ తరగతి చదువుతోంది. తన పుట్టినరోజు సందర్భంగా గ్రామీణ, నిరుపేద విద్యార్థులు చదువుకునే వాల్మీకి ఆవాసానికి చేయూతలందించాలని ఆ బాలిక సంకల్పించింది. ఆదివారం తన పుట్టిన రోజును ఆవాసం పిల్లల మధ్య సంతోషంగా జరుపుకున్న చిన్నారి ఆవాస నూతన భవన నిర్మాణానికి యాభై వేల రూపాయలను ఆర్థిక సాయంగా అందించింది. సాయి శ్రీహిత జన్మదినాన్ని పురస్కరించుకొని పొదుపు చేసిన ప్యాకెట్ మనీని ఆవాసానికి అందించడం పట్ల పలువురు ఆ చిన్నారి సేవ తత్పరతను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆవాస సహ కోశాధికారి ఎలగందుల కైలాసం, ఆవాస సభ్యులు ఎన్నమనేని అశోక్ రావు, చిత్తారి మధుకర్, ఆవాస ప్రముఖ్ సుద్దాల మల్లేశం పాల్గొన్నారు.




## కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు



రామకృష్ణాపూర్, జులై 23 (మనం న్యూస్): రామకృష్ణాపూర్ పట్టణ పట్టణ పరిధిలోని పులిమడుగు గ్రామానికి చెందిన 200 మంది మంచిర్యాల డిసిసి అధ్యక్షులు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు నాయకత్వంలో టిపిసిసి సభ్యులు నూకల రమేష్, జనరల్ సెక్రటరీ రఘునాథ్ రెడ్డి, మండల అధ్యక్షులు బానోతు నీలయ్య అధ్వర్యంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సురేఖ మాట్లాడుతూ ప్రతి ఒక్క కార్యకర్త సైనికుల్లా పని చేసి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వస్తే బడుగు. బలహీన, మైనార్టీ వర్గాలకు న్యాయం జరుగుతుందని, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందిస్తామని, ఇల్లు కట్టుకోవడానికి 5 లక్షల రూపాయలు, ఆరోగ్యశ్రీ పథకంలో ఐదు లక్షల రూపాయలు, రైతులకు ఉచిత కరెంటు, ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణంతో పాటు నిరుద్యోగ యువతకు జాబ్ క్యాలండర్,పెన్షన్ నాలుగు వేల రూపాయలు అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గండే రామచందర్, టిపిసిసి సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి ఎండి ముజాహిద్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు బదావత్ రమేష్ నాయక్, డిసిసి ఉపాధ్యక్షులు పుల్లూరి లక్ష్మణ్, క్యాతనపల్లి పట్టణ అధ్యక్షులు పల్లె రాజు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మరాఠీ శంకర్, జిల్లా నాయకులు జనార్ధన్, బాణయ్య, సుగుణాకర్ రావు, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు నేరువెట్ల శ్రీనివాస్, మైనార్టీ అధ్యక్షులు లాడెన్, ఎండీ శుకూర్, యువజన కాంగ్రెస్ మందమర్రి పట్టణ అధ్యక్షులు ఎండి.నయీం, నియోజకవర్గ జనరల్ సెక్రెటరీ బందెల రంజిత్, మండల అధ్యక్షులు ఆకుల అంజి తదితరులు పాల్గొన్నారు.

# మణిపూర్ బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి

### న్యూడెమోక్రసీ ఉమ్మడి జిల్లా కార్యదర్శి రాజన్న

గోదావరిఖని, జులై 23 (మనం న్యూస్): మణిపూర్ లో ఆదివాసీలపై జరుగుతున్న అత్యాచారాలు, హత్యలకు బాధ్యులైన దోషులను కఠినంగా శిక్షించాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యదర్శి కె.రాజన్న కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం గోదావరిఖని లేబర్ కోర్టు పైలాన్ చౌరస్తా వద్ద సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా రాజన్న మాట్లాడుతూ మణిపూర్ లో గత నాలుగు నెలల నుండి ఆదివాసీలు, ఆదివాసీ మహిళలపై అనేక రకాల దాడులు, దౌర్జన్యాలు కొనసాగుతున్నాయన్నారు. ఇప్పటికే అనేకమంది ఆదివాసీల గృహాలు ధ్వంసం చేశారని, అడ్డు వచ్చిన వారిపై దాడులు కొనసాగించి హత్యలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళను వివస్త్రను చేసి ఊరేగించడం ఇలాంటి ఘటనలు మణిపూర్ లో నేడు అనేకం జరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోని దోషులను కఠినంగా శిక్షించాలని, ఆదివాసీలకు తగిన భద్రతను కల్పించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజల ఆగ్రహానికి కేంద్ర ప్రభుత్వం గురికాక తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ




డెమోక్రసీ జిల్లా నాయకులు నరేష్, వెంకన్న, అశోక్, చిలుక శంకర్, దుర్గయ్య, మొగిలి, ఐద శ్రావన్, రామ్‌కీ, కొమరయ్య, శ్రీకాంత్, .దర్మేందర్, హరిప్రసాద్, శ్రీనివాస్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## సిఐగా బాధ్యతలు స్వీకరించిన ఉపేందర్




సిరిసిల్ల టౌన్, జులై 23 (మనం న్యూస్)ః సిరిసిల్ల టౌన్ సిఐగా బి. ఉపేందర్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందిస్తామని, ప్రజలకు ఏదైనా సమస్య ఉంటే నేరుగా వచ్చి కలవాలని సూచించారు. శాంతి భద్రతల విషయంలో అందరూ సహకరించాలని, ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో సేవలు అందిస్తామని తెలిపారు.

# రక్తదానానికి యువత ముందుకు రావాలి

### పిటిసి ప్రిన్సిపల్ సునీత చంద్రమోహన్

కరీంనగర్, జులై 23 (మనం న్యూస్)ః రక్తదానానికి యువత ముందుకు రావాలని పోలీస్ ట్రైనింగ్ సెంటర్ ప్రిన్సిపల్ సునీత చంద్రమోహన్ పిలుపునిచ్చారు. స్థానిక వావిలాలపల్లిలోని ఫిట్ డాక్ జిమ్ సెంటర్‌లో ఆదివారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫిట్ డాక్ జిమ్ సెంటర్ నిర్వాహకులు రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరూ ఆపత్కాలంలో అత్యవసరం అయినవారికి రక్తదానం చేసి ఆదుకోవడానికి ముందుకు రావాలని సూచించారు. అనంతరం ఇండియన్ రెడ్ క్రాస్ సెక్రటరీ రాధాకృష్ణ రెడ్డి మాట్లాడుతూ అన్ని దానాల్లోకెల్లా రక్తదానం మిన్న అని తెలిపారు. 18 సంవత్సరాల నుండి 60 సంవత్సరాలలోపు వయసు కలిగిన ప్రతి ఒక్కరూ రక్తదానానికి అర్హులని తెలిపారు. ఫిట్ డాక్ జిమ్ డైరెక్టర్ అనూప్‌రావు మాట్లాడుతూ జిమ్ సెంటర్‌లో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటుచేసిన రెడ్ క్రాస్ సొసైటీ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి ఆరు నెలలకోసారి తమ జిమ్ సెంటర్‌లో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ





రక్తదాన శిబిరానికి సుమారు 50 మంది జిమ్ సభ్యులు హాజరై రక్తదానం చేశారని తెలిపారు. రక్తదానం చేసిన ప్రతిఒకరికి సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ పి.కేశవరెడ్డి, ఫిట్ డాక్ జిమ్ చైర్మన్ బల్మూరి సంతోష్ రావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్‌పెక్టర్ సృజన్ రెడ్డి, మెడికల్ ఆఫీసర్ ఏం.ఎల్.ఎన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బాధితునికి ఎల్ఓసి అందించిన ఎమ్మెల్యే



రామడుగు, జులై 23 (మనం న్యూస్): రామడుగు మండలం గోపాల్ రావుపేట గ్రామానికి చెందిన మల్లేశం అనారోగ్యంతో బాధపడుతుండగా, ఆయన వైద్య ఖర్చుల కోసం లక్ష రూపాయల విలువ చేసే ఎల్ ఓసిని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఆదివారం అందించారు. ఎమ్మెల్యే కార్యాలయంలో మల్లేశం కుటుంబ సభ్యులకు ఎల్ఓసి ప్రొసీడింగ్ పత్రాన్ని అందజేశారు.

## ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన చంద్రశేఖర్



కొత్తపల్లి, జులై 23 (మనం న్యూస్): కొత్తపల్లి ఎస్సైగా దేశ్ చంద్రశేఖర్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. 2014 బ్యాచ్‌కు చెందిన ఆయన ఇప్పటి వరకు ఇల్లందకుంట ఎస్ఐగా విధులు నిర్వహించారు. తాజాగా జరిగిన బదిలీల్లో చంద్రశేఖర్‌కు కొత్తపల్లికి పోస్టింగ్ ఇస్తూ సిపి ఆదేశాలు జారీ చేశారు.

## సోలార్ ద్వారా అధిక విద్యునందిస్తోంది తెలంగాణ రాష్ట్రమే

### ఎమ్మెల్యే సంజయ్ కుమార్



జగిత్యాల ప్రతినిధి, జులై 23 (మనం న్యూస్): దేశంలోనే సోలార్ ద్వారా ఐదు వేల మెగావాట్ల విద్యుతుత్పత్తి చేస్తున్న రాష్ట్రం తెలంగాణ అని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కొనియాడారు. ఆదివారం స్థానిక పద్మనాయక కళ్యాణ మండపంలో 30కెవి సోలార్ సిస్టమ్‌ను ప్రారంభించి అనంతరం చదువులో ఉత్తమ ప్రతిభ కనబరచిన పలువురు విద్యార్థులకు వెలమ సంక్షేమ మండలి ఆధ్వర్యంలో ఉపకార వేతనాలు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగాన్ని అభివృద్ధి చేసేందుకు కెసిఆర్ సారధ్యంలో అనేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ధనం అనేది వస్తూ, పోతుంటుందని, విద్య మాత్రం శాశ్వతంగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా స్కాలర్ షిప్ పొందిన విద్యార్థులకు ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో వెలమ సంక్షేమ మండలి అధ్యక్షులు వెంకటేశ్వర రావు,ప్రధాన కార్యదర్శి వేణు, కోషాదికారి దామోదర్ రావు,మాజీ అధ్యక్షులు రాజేశ్వర రావు,జిల్లా ఖేల్ మెంబర్ సుధాకర్ రావు,రైతు బంధు సమితి జిల్లా సభ్యులు దామోదర్ రావు, బిఆర్ఎస్ యూత్ విభాగం ప్రధాన కార్యదర్శులు ఆనంద్ రావు, శరత్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# అధికారం అండగా భూ కబ్జాలు

## బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డా.అర్.ఎస్ ప్రవీణ్‌కుమార్

సుల్తానాబాద్,జూలై 23 మనం న్యూస్ : అధికారాన్ని అడ్డం పెట్టుకుని రాష్ట్రంలో భూ కబ్జాలు,ఇసుక అక్రమ రవాణ,కాంట్రాక్టుల్లో కమిషన్లకు పాల్పడుతున్న బిఆర్ఎస్ నేతలను వచ్చే ఎన్నికల్లో ఓడించాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆరోపించారు. బహుజన రాజ్యాధికార యాత్రలో భాగంగా సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి,శివపల్లిలో పార్టీ జెండా ఆవిష్కరించిన అనంతరం మాట్లాడారు. పెద్దపల్లి ఎమ్మెల్యే నియోజకవర్గంలో అరాచకాలు కొనసాగిస్తున్నారని అన్నారు. రామునిపల్లిలో ప్రభుత్వ భూములను కబ్జా చేసి ట్రినిటీ మెడికల్ కాలేజీ కట్టడాన్ని అడ్డుకున్నందుకు స్థానిక సర్పంచ్‌కు ఎమ్మెల్యే బెదిరిస్తున్నారని అన్నారు. మంత్రి కేటీఆర్ అండతో మానేరులో బిఆర్ఎస్ నేతలు ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతున్నారని అన్నారు. ఇసుక అక్రమ రవాణాల్లో మంత్రి కేటీఆర్ హస్తముందని ఆరోపించారు.అధికారం అడ్డంపెట్టుకొని నియోజకవర్గంలో వేలాది ఎకరాల అసైండ్ భూములను అక్రమించారన్నారు.





రాష్ట్రంలో వేలకోట్ల కాంట్రాక్టులన్నీ అధిపత్య వర్గాలకే దక్కుతున్నాయన్నారు. సుప్రీంకోర్టు,హైకోర్టు న్యాయమూర్తుల్లో 75 శాతం న్యాయమూర్తులు అగ్రవర్ణాలకు చెందిన వారే ఉన్నారన్నారు. మణిపూర్ మహిళలపై దాడులు జరుగుతున్న ప్రధాని మౌనం వహించడాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వ స్థలాలు,సీలింగ్ భూములల్లో ఇండ్లు కట్టుకున్న పేదలకు 2 లక్షల నుంచి 5 లక్షలు రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాలని ప్రభుత్వం డిమాండ్ నోటీసులు జరీ చేయడం అన్యాయమన్నారు. ప్రభుత్వ స్థలాల క్రమబద్దీకరణకు నామమాత్రపు రిజిస్ట్రేషన్ ఫీజు నిర్ణయించాలని ప్రభుత్వం డిమాండ్ చేశారు. అదనంతరం ఎలిగేడు మండలం నర్సాపూర్ లో బిఎస్పి నాయకులు కేఎల్ బహుజన్ కుమారులు సృజన్,స్ఫూర్తి గౌతమ్ ల బుద్దిస్థ మ్యారేజ్‌లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. యాత్రలో బిఎస్పి రాష్ట్ర కార్యదర్శి దాసరి హనుమయ్య,బిఎస్పి నియోజకవర్గ ఇన్చార్జి దాసరి ఉష,జిల్లా అధ్యక్షులు గొట్టే రాజు,ఉపాధ్యక్షులు తోట వెంకటేష్ పటేల్ జోనల్,నియోజకవర్గం అధ్యక్షులు బొంకురి దుర్గయ్య,తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతకు అధిక ప్రాధాన్యత

### మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ



సిరిసిల్ల, జులై 23 (మనం న్యూస్): రాష్ట్రంలోని మహిళా సాధికారతకు సిఎం కెసిఆర్ నేతృత్వంలోని ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోందని మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ అన్నారు. ఆదివారం సక్సెస్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ బ్యూటీ సొల్యూషన్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన వన్డే స్కిల్ సర్టిఫికెట్ కోర్స్, బ్యూటీ అండ్ వెల్ నెస్ అవగాహన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్రంలో మహిళల ఆర్థిక ఎదుగుదలకు, విద్యాభివృద్ధికి, రక్షణకు అధిక ప్రాధాన్యతనిస్తున్నారన్నారు. మంత్రి కల్వకుంట్ల తారక రామారావు మహిళలు ఆర్థికంగా ఎదగాలనే మంచి ఆలోచనతో డబ్ల్యుఇ హబ్‌ను ప్రారంభించి ఎంతోమంది ఆలోచనలను పదును పెట్టేలా వారు ఎంచుకున్న రంగాలలో ఉన్నత లక్ష్యాలను చేరుకునేలా స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారు. నేటి ఆధునిక ప్రపంచంలో దినదినాభివృద్ధి చెందుతూ భవిష్యత్తులో వేలాది ఉపాధి అవకాశాలు సృష్టించబోయే బ్యూటీషన్ రంగం గురించి స్థానిక మహిళలకు అవగాహన కల్పించిన సక్సెస్ ఇనిస్ట్యూషన్స్ ఆఫ్ బ్యూటీ సొల్యూషన్స్ నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు జాగీరు నేరెళ్ల శైలు శ్రీకాంత్ గౌడ్, ఆడెపు సౌజన్య మహేందర్, గడ్డం లత భాస్కర్, దార్ల కీర్తన సందీప్, సక్సెస్ ఇనిస్టిట్యూట్ బ్యూటీ సొల్యూషన్స్ ఆర్గనైజర్ స్వప్నరావు, బిఆర్ఎస్ పార్టీ పట్టణ మహిళా విభాగం అధ్యక్షురాలు బత్తుల వనజా రమేష్, సామల సుప్రియ శ్రీనివాస్, ఎల్లారెడ్డిపేట ఎంపిటిసి సభ్యులు నాగరాణి తదితరులు పాల్గొన్నారు.



## అప్రమత్తంగా ఉన్నాం ఆందోళన చెందవద్దు

- గోదావరికి వరద ఉదృతి తగ్గు ముఖం పట్టింది
- ప్రాజెక్టు పరిసర రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలే
- గోదావరి తీరాన్ని పరిశీలించిన జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్



మంథని, జూలై 22 మనం న్యూస్ : భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికారులు, ప్రజాప్రతినిధులు అప్రమత్తంగా ఉన్నామని,ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్ అన్నారు. మంథని గోదావరినది పరిస్థితిని మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం గోదావరి నదికి వరద ఉదృతి తగ్గు ముఖం పట్టిందని ప్రజలు ఆందోళన చెందవద్దన్నారు. భారీ వర్షాలు వరదల నేపథ్యంలో ప్రభుత్వం అప్రమత్తంగా ఉంటూ ఎప్పటికప్పుడు అధికారులకు ఆదేశాలు జారీ చేస్తోందని,నిత్యం అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంలో గోదావరినదికి వచ్చే వరదను పర్యవేక్షిస్తూ ప్రభుత్వానికి సమాచారం అందిస్తున్నారని ఆయన అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పరిసర ప్రాంతాల్లోని రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. గత ఏడాది ప్రాజెక్టు బ్యాక్ వాటర్‌తో ముంపుకు గురై అనేక ఇబ్బందులు ఎదుర్కొన్న క్రమంలో మరోసారి అలాంటి పరిస్థితులు తలెత్తకుండా ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని అధికారులను అప్రమత్తం చేసే విధంగా మీడియా కృషి చేయాలన్నారు. అనంతరం పట్టణంలోని బస్టాండ్ ఎదురుగా ఉన్న మున్సిపల్ దుకాణ సముదాయ ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపిప కొండ శంకర్,బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఏగోలపు శంకర్‌గౌడ్,సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్,మున్సిపల్ కౌన్సిలర్లు,తదితరులు పాల్గొన్నారు.

# బుద్ధిష్టి వివాహంలో పాల్గొన్న బిఎస్పి చీఫ్ ఆర్ఎస్పి



ఎలిగేడు,ప్రభాతవార్త : డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని అవలంభిస్తూ హిందూ మతంలో ఉన్న మూఢనమ్మకాలపై సమరం చేసి విసిగి చెందిన 1956 లో నాగపూర్‌లో బౌద్ధ మతాన్ని స్వీకరించిన డాక్టర్ అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు కృషి చేస్తున్న ఎలిగేడు మండలం నర్సాపూర్ గ్రామానికి చెందిన కంపల్లి లక్ష్మణ్ బాబు అనితల కుమారులు సృజన్ స్రవంతి ,స్ఫూర్తి గౌతమ్ సంగీతల వివాహాన్ని కాన్సీరామ్ కళ్యాణ మండపంలో నాగభూషణ బంతోజి ఆధ్వర్యంలో బోధినాధ్ ఉపాసకులు వీరి వివాహాన్ని బౌద్ధమత సంప్రదాయాల ప్రకారం నిర్వహించారు. ఈ వివాహానికి బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీబాయి రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ దంపతులు హాజరై వీరిని ఆశీర్వదించారు. ఈ వివాహానికి మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు బహుజన సమాజ్ పార్టీ పెద్దపల్లి నియోజకవర్గం పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కేటాయింపుకు కృషి




## పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి

పెద్దపల్లి,జూలై 23(మనం ప్రతినిధి) : జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కేటాయింపు కృషి చేస్తానని పెద్దపల్లి దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక జర్నలిస్టులు ఇండ్ల స్థలాల కేటాయింపు కొరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డిని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. జర్నలిస్టుల అందజేసిన వినతికి ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి సానుకూలంగా స్పందించి త్వరలోనే ఇళ్ల స్థలాల కేటాయింపుకు అధికారులతో మాట్లాడి స్థలం కేటాయింపుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కేటాయింపు కొరకు ఇదివరకే సీఎంఓకు నివేదిక సమర్పించడం జరిగిందని ఎమ్మెల్యే చెప్పారు. స్థానికంగా పనిచేస్తున్న జర్నలిస్టులకు కనీసం బిఎల్ఓ కింద స్థలం కేటాయింపు జరపాలని కోరగా,జర్నలిస్టుల ఇండ్ల స్థలం కేటాయింపుకు తప్పకుండా కృషిచేస్తున్నట్లు ఎమ్మెల్యే వివరించారు.

ఎమ్మెల్యే కు వినతి అందించిన వారిలో స్థానిక జర్నలిస్టులు ముస్త్యాల రవికిషోర్,బి రాజేందర్,లైసెట్టి రాజు,ఎర్రోజు వేణుగోపాల్,పోగుల విజయ్‌కుమార్ ,కొల్లూరి గోపాల్,అర్కుటి మల్లేష్,తిర్రి శంకర్,బి. శ్రీనివాస్‌గౌడ్,నాగుల మల్యాల శివాచారి,ఆకుల రమేష్,రాజేందర్,టి మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.


మనం
జనం కోసం... అక్షర యజ్ఞం...
తెలుగు దినపత్రిక

కావలెను

'మనం' తెలుగు దినపత్రికకు ఈ దిగువ పేర్కొన్న సర్కిల్స్ పరిధిలో విలేకరులుగా పనిచేసేందుకు ఉత్సాహవంతులు కావలెను. చక్కటి రాత, తెలుగుభాషపై పట్టు ఉండి ఆసక్తి గల వారి నుంచి దరఖాస్తులు కోరబడుతున్నవి.

కావలసిన ప్రాంతాలు :

**మంచిర్యాల జిల్లా:** మంచిర్యాల, చెన్నూర్, బెల్లంపల్లి, నస్పూర్, హాజీపూర్, లక్షేటిపేట్, దండెపల్లి, జన్నారం, కోటపల్లి, వేమనపల్లి, జైపూర్, భీమారం, కన్నెపల్లి, నెన్నెల్, భీమిని, తాండూర్, కాసిపేట,

**ఆసిఫాబాద్ జిల్లా:** కాగజ్‌నగర్, సిర్పూర్(టి), కౌటాలా, చింతలమానెపెల్లి, పెంచికలపేట్, బెజ్జూరు, దహేగాం, రెబ్బెన. వాంకిడి, జైనూర్, కెరమెరి, సిర్పూర్(యు), తిర్యాని.

మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

**నిర్మల్ జిల్లా:** నిర్మల్, ముధోల్, ఖానాపూర్ నియోజక వర్గాలు మరియు మండలాల వారిగా

**ఆదిలాబాద్ జిల్లా:** ఆదిలాబాద్, బోథ్ నియోజక వర్గాలు మరియు మండలాల వారిగా

మనం
జనం కోసం... అక్షర యజ్ఞం...
తెలుగు దినపత్రిక

పూర్తి వివరాలకై సంప్రదించవలసిన ఫోన్ నం:
సెల్ : 96666 99086, 83339 98076